# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY



## విలేఖరులు కావలెను...

మన వెలుగు  తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి,  వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..

మరిన్ని వివరాలకు సంప్రదించండి...

**నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954**



Cerculated by Hyderbad, Nalgonda, Nizambad, Warngall, Khammam, Rangareddy, Kamareddy, Medak, Adilabad,Manchiryal, KarimNagar

పబ్లిషర్: హైదరాబాద్   సంపుటి : 1   సంచిక : 20  శనివారం 31- 8-2024   పేజీలు : 4   వెల రూ.- 3




# టిటిడి తరహాలో యాదగిరిగుట్ట అభివృద్ధి



**యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు**

**హైదరాబాద్ బయట మరో జూపార్క్**

**'స్పీడ్' ప్రాజెక్టులపై సమీక్షలో సిఎం రేవంత్**

హైదరాబాద్,ఆగస్ట్30  **మనవెలుగు**

రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి నూతన విధానం రూపొందించాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. 'స్పీడ్' ప్రాజెక్టులపై సచివాలయంలో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ.. ఎకో, టెంపుల్ పర్యాటక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. హెల్త్ టూరిజంను అభివృద్ధి చేయాలని చెప్పారు. హైదరాబాద్ బయట మరో జూపార్క్ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. యాదగిరిగుట్ట అభివృద్ధిపై అధికారులకు సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. ఆలయ అభివృద్ధిలో పెండింగ్ పనుల వివరాలు, భవిష్యత్ అవసరాల దృష్ట్యా చేపట్టాల్సిన చర్యలపై వివరాలు ఇవ్వాలని సూచించారు. వైటీడీఏ, యాదగిరిగుట్టకు సంబంధించి పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, సీఎస్ శాంతి కుమారి, పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ రమేష్‌రెడ్డి తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.



2లో

## పేదలఇళ్లపైకి బుల్‌డోజర్లు

- పాలమూరులో రోడ్డున పడ్డ 75 కుటుంబాలు
- వెంటనే ఆపాలని కాంగ్రెస్
- అధ్యక్షుడు ఖర్గేకు కెటిఆర్ సూచన



## మహిళల భద్రతకుమరింత కఠినంగా చట్టాలు

కోల్‌కతా ఘటన నేపథ్యంలో రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్య

వివరాలు 2లో

# త్వరలో 'భారత్ డోజో యాత్ర'

**మార్షల్ ఆర్ట్సను యూత్‌కు పరిచయం చేసే లక్ష్యం**

**వీడియో షేర్ చేసిన రాహుల్ గాంధీ**

న్యూఢిల్లీ,ఆగస్ట్30 **మనవెలుగు**

త్వరలో తాను 'భారత్ డోజో యాత్ర' చేపడతానని లోక్ సభా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వెల్లడించారు. మార్షల్ ఆర్ట్స్ ట్రైనింగ్ సెంటర్లను డోజోగా పిలుస్తారని తెలిపారు. మెడిటేషన్, జివూ- జిట్సూ(బ్రెజిల్ మార్షల్ ఆర్ట్స్), ఐకిడో (జపాన్ మార్షల్ ఆర్ట్స్) వంటి ఆర్ట్స్ లను ఉపయోగించి అహింసతో ఘర్షణలను పరిష్కరించే పద్ధతులు యువతకు పరిచయం చేయడమే తమ లక్ష్యమని వెల్లడించారు. గురువారం నేషనల్

- మిగతా 2లో పేజిలో





## సుప్రీంకోర్టుకు సిఎం రేవంత్ బేషరతు క్షమాపణ

న్యాయవ్యవస్థపై అత్యంత గౌరవం ఉంది

ఎక్స్ వేదికగా సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

వివరాలు 2లో

# 15 ఏళ్లుగా నత్తనడకన దేవాదుల ప్రాజెక్ట్

**దేవాదుల ప్రాజెక్టును సందర్శించిన మంత్రుల బృందం**

**పంపింగ్ స్టేషన్‌ను పరిశీలించిన మంత్రులు**

**ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితి.. పనుల పురోగతిపై సమీక్ష**



ములుగు,ఆగస్ట్30 **మనవెలుగు**

15 ఏళ్లుగా దేవదుల ప్రాజెక్ట్ నత్తనడకగా సాగుతోందని, 2026 మార్చి నాటికి పూర్తి చేసి, సోనియా గాంధీతో ప్రారంభిస్తామని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. 300 రోజుల పాటు నీటి ఎత్తిపోసేలా ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తాం అన్నారు.. పెండింగ్ బిల్ అన్ని క్లియర్ చేస్తాం అన్న మంత్రులు.. పొరుగు రాష్ట్రాల తో సత్ సంబంధాలతో ఉంది త్వరితగతిన ప్రాజెక్టు పనుల చేపడతాం అన్నారు. గత ప్రభుత్వం కేవలం పనులు చేశారు జేబులు నింపుకున్నారు కానీ ప్రజలకు లాభం జరగలేదు.లక్ష 80 వేల

మిగతా 2లో

# గందమల్ల ప్రాజెక్టును పూర్తి చేయిస్తా

**చెరువు కబ్జా చేస్తే వదిలి పెట్టం**

**భువనగిరి పార్లమెంట్ స్థాయి సమీక్షలో ఉత్తమ్**

**ఉత్తమ్ ఏనాటికైనా సిఎం అవుతారన్న రాజగోపాల్ రెడ్డి**



యాదాద్రి భువనగిరి,ఆగస్ట్30**మనవెలుగు**

గందమల్ల ప్రాజెక్టునుమంజూరు చేసి పూర్తి చేయిస్తానని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిఅన్నారు. నా శక్తి మేరకు భువనగిరి పార్లమెంట్ పరిధిలోని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తాను. యాదాద్రి భువనగిరిలో భువనగిరి పార్లమెంట్ స్థాయి నీటి పారుదల పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేసి

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
శనివారం 31 ఆగష్టు 2024

# పేదలఇళ్లపైకి బుల్‌డోజర్లు

హైదరాబాద్,ఆగస్ట్30 రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పట్ల అత్యుత్సాహం ప్రదర్శిస్తున్న తీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పేదల ఇళ్లపైకి కాంగ్రెస్ ప్రభుత్వం బుల్డోజర్లు పంపుతుందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.మీరు చెప్పినట్లుగా, ఒకరి ఇంటిని కూల్చివేసి, వారి కుటుంబాన్ని నిరాశ్రయులుగా మార్చడం అమానవీయం, అన్యాయం అని మల్లికార్జున్ ఖర్గేను ఉద్దేశించి కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. పేదల ఇళ్లపైకి కాంగ్రెస్ ప్రభుత్వం బుల్డోజర్‌లు పంపుతుంది. రాష్ట్రం బుల్డోజర్ రాజ్యంగా మారకుండా సీఎంకు ఖర్గే సలహా ఇవ్వాలి. నోటీసులు ఇవ్వకుండా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో 75 ఇండ్లను కూల్చేశారు. ఈ 75 కుటుంబాల్లో దాదాపు 25 కుటుంబాలు వికలాంగులకు చెందినవి. రాష్ట్రంలో చట్టం, న్యాయ వ్యవస్థ పట్ల ధిక్కారం జరుగుతుంది అని కేటీఆర్ పేర్కొన్నారు.తెలంగాణను మరో బుల్‌డోజర్ రాజ్‌గా మారకుండా కాంగ్రెస్ ప్రభుత్వానికి సలహా ఇవ్వాలని కోరారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని 75 పేదల ఇళ్లను తెల్లవారుజామున 3 గంటలకు ఎటువంటి నోటీసులు లేకుండా కూల్చి వేశారు. నిన్న అక్రమంగా కూల్చివేసిన నిరుపేదల్లో 25 కుటుంబాలు శారీరక వికలాంగులు ఉన్నారు. ఆమోదయోగ్యమైన పద్ధతులు పాటించ కుండా, విధి విధానాలు లేకుండా అమలు చేసే చట్టం చట్టమే కాదు. అడ్డగోలుగా నిరుపేదలపైకి బుల్డోజర్ నడిపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి.. తెలంగాణను మరో బుల్డోజర్ రాజ్?గా మార్చకుండా ఆదేశాలు ఇవ్వండి’ అని కేటీఆర్ సూచించారు.

## మహిళల భద్రతకుమరింత కఠినంగా చట్టాలు

న్యూఢిల్లీ,ఆగస్ట్30 పశ్చిమ బెంగాల్ హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈనేపథ్యంలో దేశంలో మహిళల భద్రత కోసం ఇంకా ఎంతో చేయాల్సి ఉందని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఈ దిశగా ప్రభుత్వం తీవ్ర యోచన చేస్తోందని అన్నారు. ఈమేరకు ఎక్స్ వేదికగా పోస్టులు పెట్టారు. ‘అత్యాచారం వంటి నేరాలకు మరణశిక్ష విధించేలా చట్టాలను సవరించాం. ఆ చట్టాలను కఠినంగా అమలుచేయాలి. దేశంలో మహిళలపై జరుగుతోన్న అఘాయిత్యాలు, నేరాలు చూస్తుంటే.. ఇంకా చేయాల్సింది ఎంతో ఉందనిపిస్తోంది. మహిళలపై జరుగుతోన్న నేరాలపై కేంద్ర ప్రభుత్వం కఠిన వైఖరిని అవలంబిస్తోంది. ఆ దిశగా కొన్ని రాష్ట్రాలు చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదు. ఇటీవల కోల్‌కతాలో జరిగిన ఘటన అమానవీయమైనది‘ అని మంత్రి పోస్టు పెట్టారు.

అలాగే తిరువనంతపురంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడిన రాజ్‌నాథ్.. మహిళల భద్రత అంశాన్ని ప్రస్తావించారు. అభివృద్ధిలో స్త్రీల భాగస్వామ్యం తమ ప్రభుత్వ హయాంలో భారీగా పెరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా భేటీ బచావో-భేటీ పడావో కార్యక్రమం గురించి ప్రస్తావించారు. తమ ప్రభుత్వం తీసుకున్న చొరవ వల్ల హరియాణా వంటి రాష్ట్రాల్లో లింగనిష్పత్తిలో మెరుగుదల కనిపించిదని చెప్పారు.

# సుప్రీంకోర్టుకు సిఎం రేవంత్ బేషరతు క్షమాపణ

హైదరాబాద్,ఆగస్ట్30 తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సుప్రీం కోర్టుకు క్షమాపణలు చెప్పారు. ఈ మేరకు సీఎం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్ విషయంలో తన కామెంట్లు న్యాయవ్యవస్థను ప్రశ్నించినట్టు ఆపాదించారని ఈ ట్వీట్‌లో వెల్లడించారు. వార్తాపత్రికల్లో వచ్చిన వార్తలపై బేషరతుగా విచారం వ్యక్తం చేస్తున్నట్లు వెల్లడించారు. భారత న్యాయవ్యవస్థపై తనకు అత్యంత విశ్వాసం ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. దిల్లీ మద్యం కేసులో భారాస ఎమ్మెల్సీ కవితకు మంజూరైన బెయిల్‌కు సంబంధించి ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై స్పందించిన రేవంత్.. శుక్రవారం 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు. ‘నా వ్యాఖ్యలు న్యాయవ్యవస్థను ప్రశ్నిస్తున్నట్లుగా కొందరు ఆపాదించారు. పత్రికల్లో వచ్చిన వార్తలపై బేషరతుగా విచారం వ్యక్తం చేస్తున్నా. న్యాయవ్యవస్థ, దాని స్వతంత్రత పట్ల నాకు అపార గౌరవం, విశ్వాసం ఉన్నాయి. రాజ్యాంగం, దాని విలువలను విశ్వసించే నేను.. ఎన్నటికీ న్యాయవ్యవస్థను అత్యున్నతమైనదిగా భావిస్తూనే ఉంటా‘ అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. దిల్లీ మద్యం కేసులో భారాస ఎమ్మెల్సీ కవితకు మంజూరైన బెయిల్‌కు సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లు తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

# త్వరలో 'భారత్ డోజో యాత్ర'

(మొదటి పేజి (తరువాయి)

స్పోర్ట్స్ డే సందర్భంగా రాహుల్ గాంధీ.. భారత్ జోడో యాత్ర, భారత్ జోడో న్యాయ్ యాత్ర చేసే టైంలో తమ శిబిరాల వద్ద జరిగిన మార్షల్ ఆర్ట్స్ సెషన్ వీడియోను ఎక్స్ లో షేర్ చేశారు. ఆ వీడియోలో స్టూడెంట్లకు రాహుల్ మార్షల్ ఆర్ట్స్ సెషన్స్ నిర్వహించారు. తనకు ఐకిడోలో బ్లాక్ బెల్ట్, జివూ -జిట్సూలో బ్లూ బెల్ట్ ఉందని తెలిపారు. తన వీడియో ద్వారా కొందరిలోనైనా ఈ ఆర్ట్స్ నేర్చుకోవాలనే ఇంట్రస్ట్ రావాలని ఆశించారు.

'మేం వేల కిలోమీటర్లు జోడో యాత్ర చేశాం. ఆ టైంలో మా శిబిరాల వద్ద ప్రతిరోజు జివు-జిట్సూ ప్రాక్టీస్ చేసేవాళ్లం. ఫిట్ గా ఉండేందుకు మేం ప్రారంభించిన యాక్టివిటీ అందరికీ చేరువైంది. మేం బస చేసిన ప్రాంతాల్లోని తోటి యాత్రికులు, యువ మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులను ఒకచోటకు చేర్చింది. మెడిటేషన్, జివూ-జిట్సూ, ఐకిడోల వంటి జెంటిల్ ఆర్ట్స్ ను యువతకు పరిచయం చేయడమే మా లక్ష్యం అని పేర్కొన్నారు. దీనిద్వారా ఘర్షణ వాతావరణాన్ని సౌమ్యంగా మార్చే విలువల్ని వారిలో పెంపొందించాలని , దయ, సురక్షితమైన సమాజం కోసం కావాల్సిన సాధనాలను అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అందుకే త్వరలో భారత్ డోజో యాత్ర చేపట్టాలని నిర్ణయించాం’ అని రాహుల్ ట్వీట్ చేశారు.

రాహుల్ 'భారత్ జోడో న్యాయ్ యాత్ర’ మొత్తం 110 జిల్లాలు, 100 లోక్ సభ స్థానాలు, 337 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 60 రోజులకుపైగా 6,713 కిలోమీటర్ల మేర కొనసాగింది. అంతకుముందు రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు భారత్ జోడోయాత్ర’ ను నిర్వహించారు.

# గందమల్ల ప్రాజెక్టును పూర్తి చేయిస్తా

(మొదటి పేజీ (తరువాయి)

భువనగిరి పార్లమెంట్ లక్షలాది ఎకరాలకు సాగునీరు అందిస్తానని పేర్కొన్నారు. ఎంతటి వారైనా చెరువు కబ్జా చేస్తే వదిలి పెట్టమని స్పష్టం చేశారు. భునియదిగాని, పిల్లయిపల్లి, దర్మారెడ్డి పల్లి కాలువలకు ఎన్ని నిధులైనా ఖర్చు చేసి పూర్తి చేస్తామన్నారు . ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్న విప్ బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, ఎమ్మెల్యేలు కుంభం అనిల్, వేముల వీరేశం, మందుల సామెల్, రాజగోపాల్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ముఖ్యమంత్రి గారూ అని సంభోదించారు. అంతేకాదు.. తన నాలుకపై నల్లటి మచ్చలు ఉన్నాయని.. తాను ఏమి అంటే అది జరిగి తీరుతుందన్నారు. ఈ విషయాన్ని తన అమ్మ చెప్పిందన్నారు కోమటిరెడ్డి.

ఇప్పుడు కాకపోయినా ఎప్పుడో ఒకసారి భవిష్యత్‌లో ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి తప్పక అవుతారని చెప్పుకొచ్చారు.

ఈ కామెంట్స్ ఇప్పుడు కాంగ్రెస్‌లో సంచలనంగా మారాయి. కాగా, శుక్రవారం నాడు భువనగిరి న్యూ డైమన్షన్ స్కూల్‌లో పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి నీటిపారుదల శాఖ పనులపై మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశం అనంతరం భువనగిరి మండలం అనాజీపురం శివారులోని బూనాది గాని కాల్వను మంత్రులు ఉత్తమ్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు పరిశీలించారు.

కాల్వ పరిస్థితిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇక బునాదిగాని పిల్లయిపల్లి ధర్మారెడ్డి కాలువలను రీ డిజైన్ చేయాలని కోరారు. కాలువల వెడల్పు పెంచాలి..

దీని ద్వారా ఆయకట్టు డబుల్ అవుతుందన్నారు. అధికారులు కాగితాలపై కాకుండా దూరదృష్టితో ప్రతిపాదనలు పంపాలని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆదేశించారు.

# 15 ఏళ్లుగా నత్తనడకన దేవాదుల ప్రాజెక్ట్

(మొదటి పేజి (తరువాయి)

కోట్లు ఇరిగేషన్ శాఖ పైనా ఖర్చు చేసిన గత బిఆర్ఎస్ పాలకులు పనుల పేరుతో జేబులు నింపుకున్నరని అన్నారు. ప్రాజెక్టుల పని పేరుతో గత ప్రభుత్వా నేతలు దోచుకున్నారని విమర్శించారు. ములుగు జిల్లాలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం వద్ద దేవాదుల పంపింగ్ స్టేషన్ ను సందర్శించి, ప్రాజెక్టు ఇంటెక్ వెల్, పంప్ హౌస్ ను పరిశీలించారు. దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేయడంపై అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. 2025 డిసెంబర్ నాటికి దేవాదుల ప్రాజెక్టును అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. 2026 మార్చ్ లో సోనియాగాంధీ చేతుల మీదుగా ప్రాజెక్టును ప్రారంభిస్తామని మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. 38 టీఎంసీల నీరు ఎత్తిపోయడానికి ప్రాజెక్ట్ డిజైన్ చేశారని ప్రస్తుతం సమ్మక్క బ్యారేజ్ నిర్మాణం వల్ల 60 టీఎంసీల నీటిని ఎత్తిపోసే అవకాశం ఉందన్నారు మంత్రి ఉత్తమ్. సంవత్సరంలో 300 రోజులపాటు 60 టీఎంసీల నీటిని లిఫ్ట్ చేసి 5.57 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని అన్నారు. గత పది ఏళ్ల కెసిఆర్ హయంలో దేవాదుల ప్రాజెక్టు నిర్లక్ష్యానికి గురైందని, కమిషన్ల కక్కుర్తి కోసం కేసీఆర్ ప్రాజెక్టులను ఆగం చేశారని మంత్రి ఉత్తమ్. మండిపడ్డారు. ఇరిగేషన్ శాఖ అడ్డుపెట్టుకుని కేసీఆర్ దోపిడీకి తీరలేపారని ఫైర్ అయ్యారు. ప్రతి ప్రాజెక్టులోను వేలకోట్ల స్కాం జరిగిందని ఆరోపించారు.

1.81 లక్షల కోట్ల నిధులను ఇరిగేషన్ శాఖకు ఖర్చుచేసినా లక్ష ఎకరాలకు అదనంగా సాగునీరు ఇవ్వలేకపోయా రన్నారు. 14 వేల కోట్ల బిల్లులు పెండింగ్ లో ఉంటే, 7వేల కోట్లను తమ ప్రభుత్వం రాగానే చెల్లించిం దన్నారు. దేవాదుల ప్రాజెక్టు పెండింగ్ బిల్లులను సైతం తప్పనిసరిగా చెల్లిస్తామని, నిర్మాణ సంస్థలు ఎటువంటి భయం లేకుండా పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు. మరో వైపు దేవదుల ప్రాజెక్ట్ పనులు 15 ఏళ్లుగా నత్తనడకలో సాగాయి.3000 ఎకరాల భుసేకరణ చేయాల్సి వుంది. దీన్ని నవంబర్ 15 లోపు దీన్ని పూర్తి చేసి.. పనులను వేగంగా పూర్తి చేస్తాము రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఏదుర్కొంటున్న రైతులకు హామీ ఇచ్చిన మేరకు బూముల నష్టపరిహారం ఇస్తాము అని హామీ ఇచ్చారు. గోదావరి పరివాహక ప్రాంతంలో కట్టిన ప్రాజెక్టులతో ..ఉమ్మడి వరంగల్ జిల్లాతోబాటు. నల్గొండ,ఖమ్మం జిల్లాలకు పాక్షికంగా నీళ్లు అందుతాయి. కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక. దేవాదుల ప్రాజెక్ట్ కి పెద్ద పీట వేయడం జరుగుతుందన్నారు మంత్రి పొంగులేటి. 15 ఏళ్లుగా నత్తనడకలో దేవదుల ప్రాజెక్ట్ సాగుతోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. 3 లక్షల ఆయకట్టుకు 2026 సంవత్సరా లో ఇచ్చేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. దేవాదుల ప్రాజెక్ట్ ఇన్ డెప్త్‌గా పరిశీలన చేయడం జరిగిందన్నారు.

3000 ఎకరాల భూసేకరణ చేయాల్సి ఉందన్నారు. మంత్రుల పర్యటనలో పాల్గొన్న ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు మంత్రి ఉత్తమ దృష్టికి తీసుకెళ్లారు. వారందరూ సూచనలను పరిగణలోకి తీసుకుంటామని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. అతి త్వరలోనే ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఐదున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందించి సస్యశ్యామలం చేస్తామని అన్నారు. భూముల ధరలు పెరగడంతో భూ సేకరణ ఇబ్బందిగా మారిందని రాష్ట్రవ్యాప్తంగా ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణ కోసం ఐఏఎస్ అధికారిని నియమిస్తున్నామన్నారు.

# పేదలు, దివ్యాంగుల ఇళ్లు కూల్చడమేంటి

### వారికి తక్షణమే పరిహారం చెల్లించాలి

### మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్




హైదరాబాద్,ఆగస్ట్30 సీఎం రేవంత్‌రెడ్డి సొంత జిల్లాలో పేదలు, దివ్యాంగుల ఇళ్లు కూల్చడమేంటని అధికారులను మాజీ మంత్రి, భారాస నేత శ్రీనివాస్‌గౌడ్ ప్రశ్నించారు. నోటీసులు లేకుండా ఎలా కూలుస్తారని నిలదీశారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.‘డబ్బు ఉన్న వాళ్లకు ఎన్ని నోటీసులైనా ఇస్తారు కదా? దివ్యాంగులకు సంబంధించిన ఇళ్లను ఎందుకు కూల్చారు..వాళ్లపై మీ ప్రతాపమా?పేదలు, ధనికులకు న్యాయం ఒకవిధంగా ఉండదా? ఇదేనా కాంగ్రెస్ మార్పు పాలన? బాధితులకు ఇళ్లు కట్టించి ఇవ్వాలన్నారు. లేదంటే కచ్చితంగా న్యాయపోరాటం చేస్తాను. దీనిపై మానవ హక్కుల సంఘం సుమోటోగా కేసు నమోదు చేయాలని శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. రష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి మానవత్వం లేదని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా నిన్న మహబూబ్‌నగర్ మున్సిపల్ అధికారులు ఆదర్శన గర్‌లోని పేదల ఇండ్లను కూల్చివేసిన ఘటనపై ఆయన స్పందించారు.

దివ్యాంగులు అని చూడకుం డా వారి ఇండ్లను కూల్చడమంటే ఈ ప్రభు త్వానికి మానవత్వం అనేది లేదని తెలిసిపోయిం దన్నారు.దివ్యాంగులు నివస స్తున్న కాలనీలో అర్ధరాత్రి 400 మంది పోలీసులతో వెళ్లి వారిని బయటకి లాగేసి ఇళ్లను కూల్చడం బాధాకరం.నిన్న జరిగిన సంఘటనను మీడియా సరిగ్గా చూపిస్తే దివ్యాంగుల పట్ల భారతదేశంలో ఇట్లా జరుగుతుందా అని మన దేశానికి చెడ్డపేరు వచ్చే పరిస్థితి ఉండేదన్నారు. అలాగే సర్వం కోల్పోయి రోడ్డున పడ్డ బాధితులకు శ్రీనివాస్ గౌడ్ అల్పాహారం అందజేశారు. బాధితుల పక్షాన పోరాడుతామని హామీ నిచ్చారు. కాగా, హైదరా బాద్‌లో హైడ్రా తరహాలో పాలమూరులో కూడా అధికారులు కట్టడాలను నేలమట్టం చేస్తు న్నారు.

ఆదర్శనగర్‌లోని పేదల ఇండ్లను గురు వారం తెల్లవారుజామున కూల్చివేశారు. భారీ బందోబస్తుతో రాత్రి 2 నుంచి 3 గంటల సమయంలో హఠాత్తుగా బుల్డోజర్లతో వచ్చిన అధికారులు.. పేదలు నిద్రిస్తుండగానే బయట నుంచి గోడలను నేలమట్టం చేశారు. ఇదేమిటని ప్రశ్నిస్తుండగానే సుమారు 75 ఇండ్లను కూల్చివేసిన విషయం తెలిసిందే.

# లీగల్ టీంతో జిత్వాని కుటుంబం భేటీ



అమరావతి: వైసీపీ ప్రభుత్వ హయాంలో చిత్రహింసలకు గురైన ముంబాయి హీరోయిన్ కాదంబరీ జిత్వాని కుటుంబం లీగల్ బృందంతో భేటీ అయ్యింది. ఈ భేటీ ముగియడంతో మరికొద్దిసేపట్లో పోలీసు అధికారుల విచారణ ప్రారంభం కానుంది.ఈ విచారణ సుమారు 2 గంటలపాటు జరిగే అవకాశం ఉంది. ఆ తర్వాత డీజీపీ లేదా సీపీని జిత్వాని కుటుంబం కలవనుంది. అనంతరం వారు మీడియాతో మాట్లాడే అవకాశం ఉంది.కాగా న్యాయవాదులతో భేటీలో జిత్వాని కుటుంబం సభ్యులు ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. ముంబైలో జిందాల్‌పై కేసు ఉపసంహరించుకునేందుకు ఇక్కడ తనను అక్రమంగా కేసులో ఇరికించారని జిత్వాని చెప్పారు. ఇబ్రహీంపట్నంలో నమోదు అయిన కేసులో వారు కొన్న స్టాంప్ పేపర్లు 2023లో కొనుగోలు చేసినవని చెప్పారు. ఈ మేరకు ముంబైలో సమాచారం సేకరించినట్టు జిత్వాని కుటుంబం పేర్కొంది. తన అక్రమ నిర్బంధం, అరెస్టు వెనుక పోలీసు అధికారులు పీఎస్ఆర్ ఆంజనేయులు, కాంతిరాణా టాటా, విశాల్ గున్ని ఉన్నారని జిత్వాని చెప్పినట్లు తెలుస్తోంది.

# చంద్రబాబు తొలిసారి సీఎంగా ప్రమాణం చేసి 30ఏళ్లు..




అమరావతి, ఆగస్టు 30: పోరాట యోధుడు , నవ్యాంధ్ర నిర్మాత చంద్రబాబు అని మంత్రి టీజీ భరత్ అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ...రాష్ట్రం కోసం చంద్రబాబు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు.చంద్రబాబు మొదటి సారి సీఎంగా ప్రమాణం స్వీకారం చేసి 30 ఏళ్లు అవుతోందని తెలిపారు. చంద్రబాబు ఐడియాలజీతో ఆయనను సీఈఓ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ పిలిచేవాళ్లన్నారు. చంద్రబాబు విధానాలను అనేక రాష్ట్రాలు అనుసరిస్తున్నాయని తెలిపారు. కొత్త విధానాలను అమలు కావాలంటే బాబు నిర్ణయంతోనే అవుతుందన్నారు. చంద్రబాబు నేటి తరానికి దార్శనీయులని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
శనివారం 31 ఆగష్టు 2024

# గెలుపే లక్ష్యంగా సభ్యత్వాలు పెంచాలి

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శ్రావణి




జగిత్యాల ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 30 :
భారతీయ జనతా పార్టీ రాయికల్ పట్టణంతో పాటు రాయికల్ మండల సభ్యత్వ నమోదు వర్క్ షాప్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ బోగ శ్రావణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బోగ శ్రావణి మాట్లాడు తూ....బిజెపి సభ్యత్వం తీసుకొని వికసిత భారత్ లో పాలుపంచుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ బోగ శ్రావణి అన్నారు, బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం 2024 కార్యశాల కార్యక్రమంలో పాల్గొని ప్రతి నాయకులు కార్యకర్త ప్రతి బూత్ లో 200 మంది సభ్యత్వం చేయించాలన్నారు, సభ్యత నమోదు కోసం 8800002024 నెంబర్ కి మిస్ కాల్ ఇవ్వడం ద్వారా ప్రాథమిక సభ్యత్వ నమోదును కార్డును ఆన్లైన్%ౌ

# రేవంత్?కు దమ్ముంటే ఒవైసీ కాలేజీలు కూల్చాలి


## – కేంద్ర మంత్రి బండి సంజయ్



హైదరాబాద్, ( మన వెలుగు ) ఆగస్టు 30 : హైడ్రా కూల్చివేతలపై కేంద్రమంత్రి బండి సంజయ్ సెటైర్లు వేశారు. హైడ్రా కూల్చివేతలు కక్షసాధింపు చర్యల్లా కనిపిస్తు న్నాయని అన్నారు. అన్ని ఆక్రమణల విషయంలో హైడ్రా ఒకేలా వ్యవహరించడం లేదని సంజయ్ మండిపడ్డారు. నాగోల్ శుభమ్ కన్వెన్షన్‌లో బీజేపీ సభ్యత్వ నమోదుపై వర్క్ షాప్ జరిగింది. దీనికి బండి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. సల్కం చెరువులో ఆక్రమణలను ఎందుకు కూల్చడంలేదని ప్రశ్నించారు. ఒవైసీ కాలేజీకి మాత్రం ఏడాది సమయం ఎందుకిచ్చారని సంజయ్ నిలదీశారు. అందరికీ ఒకే న్యాయమైతే.. ఒవైసీ కాలేజీని కూల్చాలంటూ సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ కు దమ్ముంటే ముందుగా ఓవైసీ బ్రదర్స్ ఆక్రమణలు తొలగించాకే ఇతర భవనాల జోలికి వెళ్లాలని సవాల్ చేశారు సంజయ్. అక్రమ కూల్చివే తలకు తాము వ్యతిరేకం కాదన్న సంజయ్.. హైడ్రా పేరుతో పేదలను ఇబ్బంది పెడితే చూస్తూ ఊరుకోబోమన్నారు. 2028లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వానికి రేవంత్ ప్రభుత్వానికి పెద్దగా తేడా లేదని బండి సంజయ్ విమర్శించారు.

# సెల్ఫీ దిగుతుండగా కాలుజారి కాలువలో పడ్డ మహిళా

## – మహిళలను కాపాడిన స్థానికులు



నల్గొండ, ( మన వెలుగు ) ఆగస్టు 30 :
ఓ మహిళ సెల్ఫీ దిగుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కాలువలో పడింది. వెంటనే స్థానికులు స్పందించి ఆ మహిళ ప్రాణాలను కాపాడారు. ఈ ఘటన నల్గొండ జిల్లా వేములపల్లి మండలం కేంద్రంలోని ఎడమ కాలువ వద్ద చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి మిర్యాలగూడ వైపు వెళ్తున్న ఓ ఫ్యామిలీ సరదగా చుద్దామని.నాగార్జునసాగర్ ఎడమ కాలువ వద్దకు వెళ్లారు. అయితే అక్కడ తన భర్త, తమ్ముడు, కూతురు తో కలిసి సెల్ఫీ దిగుతుండగా ప్రమాదవశాత్తు మహిళ కాలు జారి కాలువలో పడింది. వెంటనే గమనించిన స్థానికులు తాళ్ల సాయంతో ఆ మహిళను కాపాడారు. ఆమెను కాపాడేందుకు దాదాపుగా 40 నిమిషాల పాటు కష్టపడ్డారు.మహిళను ప్రాణాలతో బయట పడటంతో కుటుంబ సభ్యులు,స్థానికులు ఊపిరి పిల్చుకున్నారు. కాగా సెల్ఫీ దిగుతుండగా ప్రమాద వశాత్తు కాలుజారి చాలా మంది తమ ప్రాణాలను పోగోట్టుకు న్న సంగతి తెలిసిందే.

# కేసీఆర్ పై ద్వేషంతో...రైతుల నోట్లోమట్టికొడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్



కరీంనగర్, ( మన వెలుగు ) ఆగస్టు 30 :
కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం పంపులను ఆన్ చేస్తే మళ్లీ రైతులకు కేసీఆర్ పేరు గుర్తుకు వస్తుందని మోటార్లు ఆన్ చేయకుండా వదిలేస్తున్నారని, జూలై,ఆగస్టు మాసాల్లో రోజు కు 10 లక్షల క్యూసెక్కుల నీళ్లు వృధాగా పోయి సముద్రంలో కలిశాయని, నేడు కూడా మేడిగడ్డ వద్ద 1.75లక్షల క్యూసె క్కుల నీళ్లు వృధాగా వెళ్లి సముద్రం పాలవుతున్నాయని,35వేల క్యూసెక్కుల నీళ్లు ప్రవాహం ఉన్నా కూడా మేడిగడ్డ బ్యారేజ్ గేట్లు మూయకున్న కూడా కన్నెపల్లి పంప్ హౌస్ ద్వారా నీళ్లను ఎత్తిపోయవచ్చని నీటిపారుదల అధికారులే చెబుతున్నారని, వర్షాలు లేక కరీంనగర్ ఎల్ఎండి డ్యాం ఇప్పటి నిండలేదు...ప్రభుత్వం కనీసం ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నీళ్లను ఎత్తిపోసి మధ్యమానేరులోకి ఎత్తిపోసి అక్కడి నుంచి ఎల్ ఎండిలోకి విడుదల చేస్తే, కాకతీయ కెనాల్ ద్వారా తిమ్మాపూర్, మానకొండూర్, శంకరపట్నం, ఎల్క తుర్తి, కమలాపూర్,హుజురాబాద్, వరంగల్, హన్మకొండ, తొర్రూర్ వరకు నీళ్లు ఇచ్చే అవకాశం ఉంటుంది. నీటి ఎత్తిపో తలపై సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు, ఎమ్మెల్యేలు స్పందిం చాలి తమ్మిడిహెట్టి దగ్గర ప్రాజెక్టు నిర్మాణం చేసేందుకు మహా రాష్ట్ర ప్రభుత్వం కొర్రీలు పెడితేనే కాళేశ్వరం ప్రాజెక్టు రీ డిజైన్ చేసి మేడిగడ్డ వద్ద నిర్మాణం చేయడం జరిగింది. కాళేశ్వరం రీ డిజైన్ చేసినప్పుడు కాంగ్రెస్ నాయకులు ,తెలంగాణ సమస్య లు తెలంగాణ కళ్ళతో చూస్తేనే అర్థం అవుతుంది. మేడిగడ్డ వద్ద నిత్యం నీటి ప్రవాహం ఉంటుంది కాబట్టి ఇంజనీరింగ్ అధికారుల సూచన మేరకు అక్కడ బ్యారెజి నిర్మాణం చేయడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాల వల్లనే మధ్యమానేరు, లోయర్ మానేరు ఎండిపోతున్నాయి.కాంగ్రెస్ ప్రభుత్వం కన్నెపల్లి పంపు హౌస్ ద్వారా నీళ్లు ఎత్తిపో తలను ప్రారంభించాలి. కన్నెపల్లి పంపులు ఆన్ చేసి లోయర్ మానేరు నింపితే సూర్యాపేట వరకు చెరువులు నింపే వీలుం టుంది. ఇరిగేషన్ అధికారులు నేషనల్ డ్యాం సేఫ్టీ అధికారుల కు లేఖలు రాసిన ఫలితం లేదని చెబుతున్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీలు ఈ అంశంపై స్పందించాలని, ఎల్లం పల్లి ద్వారా నీళ్లను ఎత్తిపోసి లోయర్ మానేరు నింపాలి. నవంబర్ నెలలో వరి పొలాలకు నీళ్లు ఎక్కువ అవసరం ఉం టుందని వెంటనే నీళ్లు విడుదల చేసి చెరువులు, కుంటలు నింపాలని, తెలంగాణ మంత్రులు, ఎంపీలు నేషనల్ డ్యాం సేఫ్టీ అధికారుల వద్దకు వెళ్లి సమస్య పరిష్కారం కోసం మాట్లాడాలని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పంతానికి పోయి నీళ్లు ఎత్తిపోయడం లేదని,యాసంగి పంటకు అసలు నీళ్లు వస్తాయో లేదో అని రైతులు ఆగం అవుతున్నారని,
కేసీఆర్ కు పేరు ప్రతిష్ఠలు వస్తాయనే కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం (కన్నెపల్లి) పంపు హౌస్ మోటార్లు ఆన్ చేయడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షు డు జీవి.రామకృష్ణ రావు, మాజీ మేయర్ రవిందర్ సింగ్, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ జడ్పీటీసి శేఖర్ గౌడ్,కెడిడిసిసి డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, జక్కుల నాగరా జు యాదవ్, ఆశోక్ రెడ్డి, అంజి తదితరులు పాల్గొన్నారు.

# ఔదార్యం చాటుకున్న ఆర్ఎంవో డాక్టర్ విజయ్ రెడ్డి




జగిత్యాల, ( మన వెలుగు ) ఆగస్టు 30 : స్థానిక జగిత్యాల పట్టణంలో గల సివిల్ ఆసుపత్రిలో ఆర్ ఎం ఓ గా విధులు నిర్వహిస్తున్న విజయ్ రెడ్డి( అసిస్టెంట్ ప్రొఫె సర్) ఎముకల వైద్య ప్రత్యేక నిపుణులు ,మోర పెల్లి గ్రామానికి చెందిన ఎడమల రాయమల్లు సతీమణి గంగవ్వ అనే మహి ళకు తొడ భాగంలో ఎముక, చేతి మణికట్టు కింది భాగంలో ఎముక విరగడంతో వారి కొడుకులు వైద్యానికై కొన్ని ప్రయి వేట్ ఆసుపత్రులను సందర్శించి సంప్రదిం చగా, గంగవ్వ వయసు 78 సంవత్సరాలు ఉండగా కొద్ది పాటి బీపీ పేషంట్ కావడంతో హై రిస్క్ పేరు చెప్పి సుమారు ఒక లక్ష యాభై వేలు చెల్లించాలని, అంతేకాకుండా ప్రాణాలకు హామీ ఇవ్వలే మని తెలుపగా, దిక్కుతోచని పరిస్థితులలో జగిత్యాల మెడి కల్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ హోదాలో ఉన్న ఎముకల ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ విజయ్ రెడ్డి గురించి తెలుసుకున్న పేషంట్ తరపు బంధువులు ,వారిని కలిసి పేషంట్ పరిస్థితిని వివరించి వైద్యం చేయాలని కోరగా, డాక్టర్ విజయ్ రెడ్డి వారికి ధైర్యాన్ని ఇచ్చి పేషెంట్ అయిన ఎడమల గంగవ్వకు ,కాలికి, చేతికి శస్త్ర చికిత్స విజయవంతం చేసి కొద్దిరోజుల్లోనే పేషెం ట్ ను నడిపించడంతో పేషెంట్ తరపు బంధువులకు కొడు కులకు ప్రాణం పోసినట్లయింది.
రిస్కు తీసుకొని తన తల్లికి శస్త్ర చికిత్స చేసి నడిపించిన డాక్టర్ విజయ రెడ్డికి గంగవ్వ కొడుకులైన ఎడమల రాజారెడ్డి, లక్ష్మారెడ్డి ,పేషంట్ తరపు బంధువులు, విషయం తెలిసిన గ్రామస్తులు, కృతజ్ఞతలతో ధన్యవాదాలు తెలుపుకున్నారు. తన తల్లికి ప్రభుత్వ వైద్యశాలలో వంద శాతం న్యాయం జరిగిందంటూ లక్ష్మారెడ్డి తెలు పుతూ, నిరుపేదలు ,మధ్య తరగతి కుటుం బాలు, ఎంతోమంది ఉన్న ఈ సమాజంలో అందరూ ప్రభుత్వ వైద్యశాలలో సేవలు పొందాలని ,సేవలు ఉన్నతంగా
ఉన్నాయని కొనియా డారు. కృతజ్ఞతతో ఎడమల రాజారెడ్డి లక్ష్మారెడ్డి ప్రభుత్వ వైద్యశాలకు తమ వంతు బాధ్యతగా రెండు సీలింగ్ ఫ్యాన్ లను బహుకరించి ఆర్ ఎం ఓ డాక్టర్. విజయ్ రెడ్డి పై కృతజ్ఞతను చాటుకున్నారు.

# ధర్మపురి ప్రభుత్వ ఆస్పత్రికి ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ధర్మపురి, ( మన వెలుగు ) ఆగస్టు 30 :
జగిత్యాల జిల్లాలో జ్వరాలు విజృంభిస్తున్న క్రమంలో శుక్రవారం ధర్మపురి ప్రభుత్వ ఆస్పత్రిని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం వైద్యుల హాజరు పట్టికను పరిశీలించి,డ్యూటీలో లేని వైద్యుల వివరా లు సేకరించి వారిపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఇన్ పేషంట్ ఔట్ పేషెంట్ విభాగాలను పరిశీలించి అడ్మిట్ అయిన పేషెంట్లను,వారికి అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ల పనితీరు బాగుందా లేదా వైద్య సేవలు సరిగ్గా అందుతున్నా యా లేదా అని తెలుసుకున్నారు. తర్వాత డ్రగ్ స్ స్టోర్ రూమ్ ను తనిఖీ చేసి రిజిస్టర్ ప్రకారం మందులు స్టాక్ నిల్వలు ఉన్నాయా లేవా అని సరిచూశారు. జ్వరాలు ఎక్కువగా ప్రబలుతున్న నేపథ్యంలో వైద్యులందరూ మరియు సిబ్బంది సమయపాలన పాటించాలని డ్యూటికి రానటువంటి వైద్యులపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ పాటు జగిత్యాల ఆర్డీఓ మధు సుధన్, మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సమియుద్దిన్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ శ్రీనివాస్, ఆర్ ఎం ఓ డాక్టర్ రామకృష్ణ తదితరులు పఉన్నారు.

## హైడ్రాకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే వార్నింగ్



కూకట్ పల్లి, ( మన వెలుగు ) ఆగస్టు 30 : హైడ్రాకు కూకట్‌పల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు వార్నింగ్ ఇచ్చారు. పేదల జోలికి వస్తే ఊరుకునేది లేదన్నారు. కూకట్‌పల్లి సున్నం చెరువు పరిసరాల్లోని పద్మావతి నగర్ వాసులకు హైడ్రా అధికారులు నోటీసులు జారీ చేశారు. అయితే స్థానికులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే
మాధవరం భరోసా ఇస్తున్నారు. కూలీ పనులు చేసుకుని బతికే ఈ పేద ప్రజలపై హైడ్రా ప్రతాపం చూపిస్తే ఊరుకునేది లేదన్నారు. 40ఏళ్లుగా ఇక్కడే ఉంటున్న వాళ్లకి నోటీసులు ఇవ్వడం ఏంటని మాధవరం ప్రశ్నించారు. ఇప్పటి కే కూకట్‌పల్లి చేరువులన్ని సర్వే చేసి కంచెలు కూడా వేశామ ని తెలిపారు. ఎవరైతే చెరువులు, నాలాల దగ్గర ఇల్లు కట్టుకున్నారో వారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలంటూ మాధవరం డిమాండ్ చేశారు.

## ఆటో కారు ఢీకొని మహిళ మృతి



బాన్సువాడ, ( మన వెలుగు ) ఆగస్టు 30 : ఆటో కారు ఢీకొని ఓ మహిళ మృతి చెందింది. బాన్సువాడ నియోజకవర్గం నసూరుల్లాబాద్- వర్ని ప్రధాన రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతిచెం దగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడగా, మరో ఇద్దరు స్వల్ప గాయాలకు గురయ్యారు. బాన్సువాడ నుంచి బొలెరో వాహనం వర్నివైపు వెళుతుండగా నసూరుల్లాబాద్ శివారులో ఆటోను ఢీకొట్టింది. ఈ సంఘటనలో ఆటోలో ఉన్న ఉష (35) అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందారు. మరో నలుగురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను బాన్సువాడ ఆసుపత్రికి తరలించారు.

## గంజాయి కేసులో నిందితుడికి శిక్ష పడే విధంగా దర్యాప్తు పూర్తి చేయాలి

**జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్**






మహబూబాబాద్, ( మన వెలుగు ) ఆగస్టు 30 : తెలంగాణ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఆధ్వ ర్యంలో మహబూబాబాద్ టౌన్ పోలిస్ స్టేషన్ కాన్ఫరన్స్ హాల్ లో గంజాయి మరియు మాధకద్రవ్యలు నిర్ములించేందుకు జిల్లా పరిధిలో పోలీస్ అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నార్కోటిక్ డిఎస్పీ సైదులు మరియు నార్కోటిక్ ఇన్స్పెక్టర్ అధికారులకు తగు సూచన లు చేసారు.ఈ సందర్బంగా నార్కోటిక్ డిఎస్పీ సైదులు గారు మాట్లాడుతూ.. ..గంజాయి కేసులో నిందితులకు శిక్ష పడే విధంగా దర్యాప్తు పూర్తి చేయాలనీ అన్నారు.గంజాయి జోలికి పోవాలంటే నిందితులకు భయం కలగాలి అని అన్నారు.అంతేకాకుండా జిల్లా వ్యాప్తంగా విద్యార్ధులకు, తల్లిదండ్రు లకు అవగాహన కలిగేలా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణా మరియు వాడకం పై చాలా కఠినంగా వ్యవహరిస్తుం దని డిఎస్పీ అన్నారు.

## మంకీపాక్స్ వ్యాప్తి.. అక్కడ ఆరు నెలల్లో ఆగిపోవచ్చు: డబ్ల్యూహెచ్‌వో

జెనీవా: ప్రాణాంతక మంకీపాక్స్ వ్యాప్తి పలు దేశాలను కలవరపెడుతోంది. ముఖ్యంగా ఆఫ్రికా దేశాల్లో దీని తీవ్రత ఎక్కువగా ఉంది. అయితే, వచ్చే ఆరు నెలల్లో దీని వ్యాప్తి ఆగిపోవచ్చుని ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా వేసింది.ఇందుకు సంబంధించిన వ్యాక్సిన్‌లు మరికొన్ని రోజుల్లోనే కాంగోకు చేరుకోనున్నట్లు తెలిపింది.కాంగోలో ఎంపాక్స్ వ్యాప్తి ఆందోళనకర రీతిలో ఉన్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి.

## గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించాలి



జగిత్యాల టౌన్, ( మన వెలుగు ) ఆగస్టు 30 : గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించాలిజగిత్యాల పట్టణంలోని వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించాలని మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతికి పట్టభద్రుల ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి లేఖ రాశారు. వినాయక చతుర్దశి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్ మహానగరంలో వినాయక మండపాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉచితంగా విద్యుత్ ప్రకటించిన నేపథ్యంలో జగిత్యాల పట్టణంలో సైతం గణేష్ మండపాలకు ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పించాలని లేఖలో పేర్కొన్నా రు.

## ఓల్డ్ సిటీ ఎంఐఎం జాగీరు కాదు

**కేంద్ర మంత్రి బండి సంజయ్**




హైదరాబాద్, ( మన వెలుగు ) ఆగస్టు 30 :
కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎంఐఎం ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. సభ్యత్వ నమోదుకు పిలుపు నిచ్చిన అయన ఈ వ్యాఖ్యలు చేశారు. మోడీ ప్రభుత్వంలో రైతులకు న్యాయం జరిగిందని, ఆదివాసీ మహిళ ముర్మును రాష్ట్రప తిని చేశామని అన్నారు. పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు ఎంతో కృషి చేశారని అన్నారు. ఓల్డ్ సిటీ ఎంఐఎం జాగీరు కాదని అన్నారు. కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు నిస్తామని అన్నారు. అందరు బీజేపీ సభ్యత్వం తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతున్నామని, ప్రతి బూత్ తిరిగి నా విజయం కోసం కృషి చేసింది కార్యకర్తలే అని అన్నారు.రెట్టించిన ఉత్సాహంతో సభ్యత్వ నమోదు చేయించాలని పిలుపునిచ్చారు.ఈ దేశాన్ని ముక్కలు చేసింది కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు.370 ఆర్టికల్ రద్దు చేసిన గొప్ప వ్యక్తి మోదీ అని, పంటలకు గిట్టుబాటు ధర కల్పించిన ప్రభుత్వం బీజేపీ అని అన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన ముగ్గురికి జైలు శిక్ష

**కరీంనగర్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ పర్స రమేష్**

కరీంనగర్ ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 30 : కరీంనగర్ పట్టణంలో మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడిన (25) మంది వ్యక్తులను కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు శుక్రవారం కరీంనగర్ మున్సిఫ్ మెజిస్ట్రేట్ ముం దు హాజరు పరచగా మేజిస్ట్రేట్ అందులో నుండి ఒకరికి పది రోజుల జైలు శిక్ష, ఇద్దరు వ్యక్తులకు మూడు రోజుల జైలు శిక్ష మరియు 6500 జరిమానా విధించడం జరిగింది. మరియు మిగతా ఇరవై మూడు మంది వ్యక్తులకు 35000 రూపాయల జరిమానా విధించడం జరిగింది. ఇప్పటి వరకు రెండు వందల ఇరవై ఆరు మంది వ్యక్తులకు జైలు శిక్ష పడింది. మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని అదే విధంగా జైలు శిక్షకు గురి కావద్దని మరియు జైలు శిక్ష పడిన వ్యక్తుల యొక్క లైసెన్స్ రద్దు చేయడానికి ఆర్టీవో కార్యాల యానికి సిపారసు చేయడం జరుగుతుందని కరీంనగర్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ పర్స రమేష్ తెలిపారు.

## రోడ్డుకు మరమ్మత్తులు చేసిన పోలీసులు



ఖమ్మం రూరల్, ( మన వెలుగు ) ఆగస్టు 30 : రోడ్డుకు మరమ్మత్తులు చేసిన పోలీసులు. ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్ నుంచి కోదాడ క్రాస్ రోడ్డు వరకు వెళ్లే మార్గంలో ప్రధాన రహదారిపై గుంతలు ఏర్పడడంతో ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. దీంతో శుక్రవారం రూరల్ పోలీసులు రోడ్డుపై ఏర్పడ్డ గుంతలకు మరమ్మత్తులు చేపట్టారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులే స్వయంగా రోడ్డుకు మరమ్మతులు చేయడం పట్ల వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## రామ్‌నగర్‌లో హైడ్రా కూల్చివేతలు

**నాలా ఆక్రమణలను కూల్చేసిన అధికారులు**

హైదరాబాద్,ఆగస్ట్30: హైదరాబాద్‌లోని అడిక్‌మెట్ డివిజన్ రాంనగర్‌లో 'హైడ్రా' కూల్చివేతలు చేపట్టింది. రాంనగర్ చౌరస్తాలోని మణెమ్మ కాలనీలో నాలాను ఆక్రమించి నిర్మించిన కట్టడాలను రెండు రోజుల క్రితం హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. దీనిపై నివేదిక సమర్పించాలని జీహెచ్ఎంసీ రెవెన్యూ అధికారులను ఆయన ఆదేశించారు. నిర్మాణాలు అక్రమమే అని నిర్ధరించిన అనంతరం హైడ్రా అధికారులు శుక్రవారం ఉదయం కూల్చివేతలు చేపట్టారు. ఇక్కడ విక్రమ్‌యాదవ్ అనే వ్యక్తికి చెందిన స్థలంలో అక్రమంగా కల్లు కాంపౌండ్ కొనసాగుతోందని స్థానికులు రెండు రోజుల క్రితం హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. అక్రమ నిర్మాణాలు చేపట్టారని అందులో పేర్కొన్నారు. దీంతో స్పందించిన యంత్రాంగం అక్కడి కల్లును పారబోసి పూర్తిగా సామగ్రిని తొలగించి.. కూల్చివేతలు చేపట్టింది. ఫిర్యాదు చేసిన రెండు రోజుల్లోనే హైడ్రా చర్యలకు ఉపక్రమించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## అనుమతులు లేకుండా జన్వాడ ఫామ్‌హౌజ్ నిర్మాణం

**- నిర్ధారణకు వచ్చిన పంచాయితీ అధికారులు**
**-త్వరలోనే నోటీసులు ఇచ్చే అవకాశం ?**




హైదరాబాద్,ఆగస్ట్30 జన్వాడ ఫాంహౌస్‌కు రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల నుంచి ఎలాంటి అనుమతుల్లేవని అధికారులు ప్రాథమిక సమాచారం సేకరించినట్లు తెలిసింది. హైదరాబాద్ సమీపంలోని శంకర్‌పల్లి మండలం జన్వాడ రెవెన్యూ పరిధిలో ఉన్న ఈ ఫాంహౌస్ భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అధీనంలో ఉండడం, బుల్కాపూర్ నాలా బఫర్‌జోన్ పరిధిలో ఉందన్న ప్రచారంతో చేవెళ్ల రెవెన్యూ డివిజన్ అధికారులు అంతర్గతంగా పలు అంశాలను సేకరించారని సమాచారం. ఈ ఫాంహౌస్‌ను మీర్జాగూడ గ్రామపంచాయతీ పరిధిలో ఎనిమిదేళ్ల క్రితం నిర్మించారు. అప్పట్లో గ్రామపంచాయతీ కార్యదర్శి అక్రమ కట్టడంగా గుర్తించారని తెలుస్తోంది. ఫాంహౌస్ యజమాని ఎన్.ఎస్.ఎల్.ఆర్.ప్రసాదరాజు చిరునామాకు నోటీసులు సైతం పంపించారని సమాచారం. ఆయన స్పందించకపోవడంతో పంచాయతీ ఆదాయం నిమిత్తం కొద్దిరోజుల తర్వాత ఫాంహౌస్‌కు ఇంటి నంబర్ 4-5 కేటాయించి అసెస్‌మెంట్ చేశారు. ఫాంహౌస్ విస్తీర్ణం 362 గజాలని, 3,200 చదరపు అడుగుల్లో ఉందని గ్రామపంచాయతీ అధికారులు లెక్కలు వేసి.. ఏటా రూ.11 వేలు పన్ను చెల్లించాలని అసెస్‌మెంట్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జీవో నంబరు 111 పరిధిలో
ఫాంహౌస్ ఉందని తెలిసినా.. దాన్ని వేరే యంత్రాంగం పర్యవేక్షిస్తుందన్న భావనతో అప్పట్లో వారు పన్ను మాత్రమే విధించారు. ఆ మేరకు నిర్వాహకులు ఏటా ఇంటి పన్ను చెల్లిస్తున్నారు. జన్వాడ ఫాంహౌస్ పరిసర ప్రాంతాల్లో ప్రవహిస్తున్న బుల్కాపూర్ నాలా పరీవాహక ప్రాంతంలో రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు గురువారం సర్వే పూర్తి చేశారు. ఉపగ్రహ చిత్రాలు, గ్రామపటాలను సరిపోల్చారు. నాలా బఫర్‌జోన్‌లో ఫాంహౌస్ ఉందా? లేదా? అని నిర్ధారించుకున్నాక రంగారెడ్డి కలెక్టర్‌కు నివేదిక సమర్పించనున్నారు. ఇప్పటికే అధికారులు వరుసగా పలు దఫాలుగా ఇక్కడ పరిశీలన చేశారు. అయితే ఈ ఫామ్ హౌజ్ తనది కాదని, తన మిత్రుడిదని మాజీమంత్రి కెటిఆర్ ప్రకటించడం కొసమెరుపు.

## హిమాయత్ సాగర్ వైపు హైడ్రా చూపు

**- అక్కడి జలాశయ ఆక్రమణలపై నివేదిక**
**-పూర్తిస్తాయి సమాచారంతో ఇక రగంలోకి**

హైదరాబాద్,ఆగస్ట్30 బుల్డోజర్లు ఇక హిమాయత్‌సాగర్ వైపే సాగనున్నాయి. సాగర్ జలాశయ పరిధిలో అక్రమంగా నిర్మించుకున్న ఫామ్ హౌజ్‌లపై హైడ్రా దృష్టి సారించింది. వివరాలు సేకరించింది. వారంలోగా ఇక్కడి జలాశయంలోని అక్రమ నిర్మాణాలను కూల్చివేసేందుకు రంగం సిద్ధం చేశారు. జలమండలి, రెవెన్యూ అధికారులు ఎఫ్‌టీఎల్ (పూర్తిస్థాయి నీటి మట్టం) పరిధిలో ఉన్న నిర్మాణాలను గుర్తించే పక్రియను చేపట్టారు. మొదటి దశలో కొందరు ప్రముఖుల ఫామ్‌హౌస్‌లు, ఇతర నిర్మాణాలు ఇందులో ఉన్నట్టు తేలింది. అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలతోపాటు ఇతర పార్టీలు, ప్రముఖుల బంగ్లాలు అందులో ఉన్నాయి. వాటి నుంచి పది భారీ నిర్మాణాలను అధికారులు ఎంపిక చేశారు. అధికార పార్టీ ప్రస్తుత ఎమ్మెల్యే వ్యవసాయ క్షేత్రంతోపాటు ఇతర నేతల ఫామ్‌హౌస్‌లు తెరపైకి వచ్చాయి. ఆయా నిర్మాణాలు ఎఫ్‌టీఎల్ హద్దు లోపల ఎంత వరకు ఉన్నాయి. బఫర్‌జోన్ లోపల, వెలుపల ఎంత మేర ఉన్నాయనే వివరాలతో నివేదిక సిద్ధం చేయాలని హైడ్రా కార్యాలయం జలమండలి, రెవెన్యూ అధికారులను ఆదేశించింది. వచ్చే సోమవారానికి నివేదికను పూర్తి చేస్తామని అధికారులు గురువారం హైడ్రాకు నివేదించారు.ఈ నెల 11న గండిపేట జలాశయంలోని అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు.